ChimataMusic.com

# మనిషే మణిదీపం.. మనసే నవనీతం

**చిత్రం: మంచుపల్లకి (1982)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: శ్రీశ్రీ**

**సంగీతం: రాజన్-నాగేంద్ర**

---

**పల్లవి:**

మనిషే మణిదీపం.. మనసే నవనీతం

మనిషే మణిదీపం.. మనసే నవనీతం

మనిషే మాణిక్యం.. మెరిసే వైఢూర్యం

కన్నుల్లో అనురాగం.. గుండెల్లో అనుతాపం!!

మనిషే మాణిక్యం.. మెరిసే వైఢూర్యం

కన్నుల్లో అనురాగం.. గుండెల్లో అనుతాపం!!

మనిషే మణిదీపం.. మనసే నవనీతం.. హ హ..

**చరణం 1:**

ఈమె పేరే మంచితనం.. ప్రేమ పెంచే సాధుగుణం..

ఈమె తీరే స్నేహధనం.. వాడకంతా ఆభరణం..

ఈమే పలుకే.. ముద్దుగొలిపే.. ముద్దులొలికే తీయదనం!!

హో..ఆ ఆ ఆ ఆ..

మనిషే మణిదీపం.. మనసే నవనీతం
మనిషే మాణిక్యం.. మెరిసే వైఢూర్యం
కన్నుల్లో అనురాగం.. గుండెల్లో అనుతాపం॥

మనిషే మణిదీపం.. మనసే నవనీతం

**<u>చరణం 2:</u>**

పెళ్ళి పల్లకి హరివిల్లు.. చుక్కలే అక్షింతల జల్లు..
పెళ్ళి పల్లకి హరివిల్లు.. చుక్కలే అక్షింతల జల్లు..

సంజ కెంజాయ పారాణి.. లేత మబ్బులే సాంబ్రాణి..
పిల్లగాలులే ప్రేక్షకులు.. దేవదూతలే రక్షకులు॥

మనిషే మణిదీపం.. అహా.. మనసే నవనీతం.. అహా..
మనిషే మాణిక్యం.. మెరిసే వైఢూర్యం
కన్నుల్లో అనురాగం.. గుండెల్లో అనుతాపం
మనిషే మణిదీపం.. మనసే నవనీతం॥

**<u>చరణం 3:</u>**

ఎదురు చూచిన తొలిరేయి.. ముదిత కురులే చెదిరాయి..
నిదుర మరచిన నడిరేయి...ప్రియుని పెదవులు నవ్వాయి..
అంతలోనే.. తెల్లవారి.. వింత కలలే కరిగాయి॥

మనిషే మణిదీపం.. అహా.. మనసే నవనీతం
మనిషే మాణిక్యం.. మెరిసే వైఢూర్యం
కన్నుల్లో అనురాగం.. గుండెల్లో అనుతాపం॥